# 8

# దేవుని స్వరమును అనుసరించుట

రోమీయులకు 6:17నందు, రోమీయులు ఒకప్పుడు పాపమునకు దాసులైయుంటిరి గాని "యే ఉపదేశమునకు మీరు [వారు] అప్పగింపబడితిరో దానికి హృదయ పూర్వకముగా లోబడితిరి" అని పౌలు తన కృతజ్ఞతను వ్యక్త పరచెను. రోమీయులకు 10:17నందు ఆయన ఈలాగు వ్రాసెను, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." ఈ రెండు వచనములు బైబిలు యొక్క ప్రముఖమైన నియమముపై మన దృష్టిని కేంద్రీకరించునట్లు చేయును. విశ్వాసముచే జీవించుటకు దేవుని యొక్క మాటను వినవలెను. మరియు ప్రతిస్పందించవలెను, మరియు తరువాత ఆయన యేమి చెప్పుచున్నాడో దానిని చేయవలెను. లేఖనములు మౌనం వహించిన వాటి విషయంలో ఎట్లు మనము దేవుని స్వరమును అనుసరించగలము?

## లేఖనము యొక్క మౌనముతో వ్యవహరించుట

మనము ఎదుర్కొను ప్రతి పరిస్థితిని లేదా ఆచరణను బైబిలు ప్రస్తావించదు. ఉదాహరణకు క్రీస్తు శకం మొదటి శతాబ్దమునుండి సాంకేతిక రంగమునందు వచ్చిన అభివృద్ధి యొక్క వెలుగులో ఎట్లు క్రైస్తవులు జీవించాలి? మోటారు వాహనమును జాగ్రత్తగా నడుపుటకు సంబంధించి క్రైస్తవునికి గల బాధ్యతను గూర్చి ఇప్పుడు బైబిలు ప్రత్యక్షముగా ఏమీయూ చెప్పుట లేదు. దీని అర్థము, మనకు నచ్చిన విధముగా మనము నడుపుటకు స్వతంత్రులమై యున్నామనా? ఎంత శ్రద్ధ కలిగిన విద్యార్థియైనను దానిని గూర్చి అలా చెప్పలేదు. మనం కలిగి ఉన్న వస్తువులను ఎట్లు ఉపయోగించవలెనో బైబిలు మనకు బోధించుచున్నది. మరియు అది ప్రజా ప్రభుత్వములకు విధేయత చూపుటకు మనకు బోధించుచున్నది (రోమీయులకు 13:1-7 చూడు). ఈ నియమములలో వాహనములను నడుపునప్పుడు వహించవలసిన జాగ్రతలను గురించిన మార్గదర్శక సూత్రాలు యిమిడి ఉన్నాయి.

ఒక భావనలో, యంత్ర వాహనములను గూర్చి బైబిలు వివరణాత్మకంగా (నేరుగా) ప్రస్తావించలేదు గనుక ఎట్లు యాంత్రిక వాహనములను నడుపవలెనో అను అంశముపై బైబిలు మౌనముగానున్నదని ఎలా చెప్పగలము. అయితే, మనము వాహనమును నడుపునప్పుడు మన ప్రవర్తనను గూర్చి దేవుని చిత్తము మౌనముగానున్నదని అర్థము కాదు. విశ్వాసముచే మనము జీవించుటకు, తరుచుగా పేర్కొనబడనివాటిని, లేఖనముల స్పష్టత అను లక్షణమును మనము తప్పక అర్థము చేసుకొనవలెను: ప్రత్యేకమైన సందర్భములకు వర్తించు సాధారణమైన నియమముల ద్వారా దేవుడు తరుచుగా బోధించుచున్నాడు. మరికొన్ని మాటలలో చెప్పిన, కొంత బోధ వివక్షితము.

విశ్వాసముచే ఎట్లు జీవించవలెనో అర్థము చేసుకొనుటకు వెదకుచున్న బైబిలు విద్యార్థులచే ఈ ఉదాహరణనుండి నేర్చుకొనబడు పాఠము అన్ని వేళల అభినందించబడదు. లేఖనములు మౌనముగానున్నప్పుడు ఏమి చేయవలెనను దానిని గూర్చి భేదములు పుట్టును. సంఘములో

వాద్యములకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి భిన్నమైన అభిప్రాయములు బాగుగా వివరించును. సంఘ ఆరాధనకు సంబంధించి వాద్య సంగీతమును ఉపయోగించుటను గూర్చి దానిని ఆజ్ఞాపించలేదు లేదా నిషేధించలేదు, క్రొత్త నిబంధన ఎన్నడు స్పష్టముగా ప్రస్తావించలేదు. ఈ మౌనము అటువంటి వాద్య సంగీతములను ఉపయోగించుటకు స్వాతంత్ర్యమును అనుగ్రహించుచున్నదా? ఒక గుంపు అవును అని అంటుంది. మరొక గుంపు, అనుమతించుటలేదు గనుక వాద్య సంగీతమును ఉపయోగించరాదని అంటుంది. రెండవ ఆలోచన సరియైనదని నేను నమ్ముచున్నాను. ఎందుకు?

## మౌనము అనుమతిని అనుగ్రహించునా?

ప్రయోగాత్మకముగా బైబిలు మౌనమును కొందరు ఈ విధముగా భావించుచున్నారు, మనకు ఏది ఇష్టమైతే దానిని మనము చేయ వచ్చును. మరికొన్ని మాటలలో, బైబిలు దేనినైతే విరణాత్మకముగా నిషేధించలేదో అది అనుమతించబడును అని ఈ ఆలోచన తెలియజేయుచున్నది. జాక్ కట్రల్ అనునతడు ఆచరణలో ఈ ఆలోచన యొక్క అర్థము ఏమైయున్నదో సరిగా చూపించెను: “అనగా దీని అర్థము … ఒక విషయమునకు సంబంధించి దేవుడు చట్టము చేయనిచోట, ఆ విషయముపై ఒకని మనసాక్షికి మనము అది అవసరమని కాని లేక నిషేధించబడినది అని కాని చెప్ప ప్రయత్నించరాదు.”[1] యిక్కడ సమస్య ఏమనగా, ఈ స్థితి స్థిరముగా కొనసాగుట లేదు.

ఈ ఆలోచనను చర్చించుట ప్రారంభించుదము, ఈ ఆలోచనా దృక్పథము తార్కికముగా విరుద్ధము. ఒలాన్ ఎల్. హిక్స్ ఈలాగు వివరించెను:

> ఈ నియమము (ప్రత్యేకించి నిషేధించని దేనినైనను అనుమతించుట), పూర్తి అంతిమ నిర్ణయమునకు చేర్చబడెను. దేవునిని సేవించుటలో మానవులు కోరుకొను దేనినైనను అంగీకరించును, అందుచేత ప్రతి మానవుడు మరల తనకు తాను చట్టమగుచున్నాడు. సువార్త ప్రకటించబడవలసినట్లయితే మరియు సంఘము ఎట్టి రీతిగానైనను తన యొక్క పరిశుద్ధతలో భద్రము చేయబడవలసినట్లయితే, ఈ విధముగా నన్ను అట్టి నియమము పూర్తిగా స్వీకరించదగినది కాదు.[2]

కొన్ని సార్లు ఒక స్థితిని గూర్చిన తార్కికతను పరిశీలించుచున్నప్పుడు, “ఏదైతే ఎంతో ఎక్కువగా ఋజువు చేయుచున్నదో అది నిజానికి ఋజువు చేయుట లేదు” అనే ప్రతిపాదనను మనము వింటాము. అది యిక్కడ వర్తించును. బైబిలు యొక్క మంచి విద్యార్థి లేఖనములయందు ఎన్నడును బహిరంగముగా నిషేధించబడని, దానిని దేవుని చిత్తముతో సమన్వయము లేని, లెక్కలేనన్ని క్రియలను గూర్చి ఆలోచించగలడు. ఉదాహరణకు ఆరాధన అనుభూతిని మరింతగా పొందుటకు నిషా పుట్టించు మత్తు పదార్థములను మనము వాడవచ్చునా? అటువంటిది ఎన్నడు నిషేధించబడలేదు. ప్రభు రాత్రి భోజనము కొరకై కేకులను మరియు టీని యేసు శరీరము మరియు రక్తమునకు గురుతుగా, మనము అందించవచ్చునా? అవి నిషేధించబడలేదు. లేఖనముల మౌనమును అనుమతిగా పరిగణించబడరాదు. తాత్వికమైన ముగింపునకు వచ్చినప్పుడు, అటువంటి ఆలోచనలు ప్రభువు అధికారమును జవదాటరానిదిగా ఎంచువారికి అనంగీకారమైన అనేక కార్యములను చేయుటకు తలుపులు తెరుచును. అయినప్పటికి, దేవునిని ఆరాధించుటలో వాద్య సంగీతములను గూర్చిన ఆలోచనలకు

సంబంధించి అనేకమైన బైబిలు ఆధారములు కలవు.

"మౌనమునుండి వాదన" అని పిలువబడుచున్న దానితోగల తాత్వికమైన ఈ సమస్య కేవలము అది కష్టతరమైనది మాత్రమే కాదు. ఈ ఆలోచన దేవుని స్వభావమును గూర్చి మరియు ఆయన తన ప్రజలతో నిరంతరము వ్యవహరించిన విధానమును గూర్చి బైబిలు బోధించుచున్న దానితో కూడ సరిపోవుట లేదు. ఎఫ్. లాగార్డ్ స్మిత్ అనునతడు ఈ తీర్మానమునకు మనలను నడిపించు ఉపయోగకరమైన క్లుప్తమైన సారాంశమును వ్రాసెను:

> ఏ పత్రమైనను అధికార పూర్వకమైనదిగా పేర్కొన బడవలసి వచ్చినట్టయితే, దానియొక్క మౌనము పట్ల గౌరవము చూపవలెను, లేకపోయినట్టయితే ఆ ప్రతిని ఎందుకు అధికారమైనదిగానెంచవలెను? ఒక పత్రము దానియొక్క మౌనమునందు గౌరవించబడక పోయినట్లయితే అది భిన్నమైన పత్రమై ఉండాలి – పేర్కొనబడని "కాళీలని పూరించు" మన యొక్క మానవ కల్పితముచే మరియు కనుగొనుటచే తయారుచేయబడిన ఒక క్రొత్త పత్రము. ముగింపునందు, సవరించబడిన పత్రము, కనీసము మనము నోటితో మనము చెప్పినప్పటికిని, ఎంత మాత్రమును అసలైనదిగానుండదు.
>
> ఇశ్రాయేలీయులు తమ ఆరాధనకు సంబంధించి ఇయ్యబడిన ప్రత్యేకమైన ఆజ్ఞలయందు మౌనమునకు సంబంధించిన నియమము పనిచేయుటను మనము చూతుము. ఎందుచేతననగా దేవుడు ప్రత్యకముగా జంతు బలులను గూర్చి, ప్రత్యేకమైన పండగలను గూర్చి మరియు దశమ భాగమును గూర్చి ఆజ్ఞాపించెను. ఉదాహరణకు, ఆరాధనలో యితర పద్దతులను ప్రవేశపెట్టుటకు వారికి స్వతంత్రత లేదని ఇశ్రాయేలీయులు సరిగ అర్థము చేసుకొనిరి. దేవునిని మహిమ పరచుటకై నిప్పులపై నడచుట ఖచ్చితముగా వినయముతో కూడిన చర్యయై యున్నది, కాని ప్రత్యక్షగుడారపు ఆరాధనకు సంబంధించి దేవుని చిత్తమును అది ప్రతబింపచేయుట లేదు.
>
> పునరుద్ధరణ ఉద్యమము లేఖన మౌనమును గురించిన అధికారమును తయారు చేసెనని మనము భావించినట్లయితే, మనము తప్పుచేయుచున్నాము. వాస్తవానికి, మౌనము యొక్క అధికారము ఎక్కువగా బైబిలు సంబంధమైనదిగానుండలేదు. ఇశ్రాయేలీయులు మోషే ధర్మశాస్త్రమునకు కలుపవద్దు లేదా తీసివేయవద్దు అని చెప్పినప్పటి దాని కంటే ఎక్కువైన స్పష్టముగా చెప్పబడిన ఆజ్ఞ యింకేమున్నది [ద్వితీయోపదేశకాండము 12:32]? కొరింథీయులను తమ యొక్క అతిశయమును మరియు భేదములను బట్టి గద్దించుచున్నప్పుడు, పౌలు అదే భావమును తెలియజేసెను: "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదు" [1 కొరింథీయులకు 4:6].[3]

మౌనము అనుమతిస్తుంది అనే ఆలోచన బైబిలు సంబంధమైన బోధను ప్రతిబంబించుట లేదు. అప్పుడు, విశ్వాసముచే దేవుని కొరకు జీవించవలెనను మన తీవ్రమైన కోరికకు ఈ ఆలోచన మనకు సహాయము చేయదు అని మనము తీర్మానించగలము.

## దేవుని స్వరమునకు అంటిపట్టు కొనుటచే - "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమించ వద్దు"

దేవుని ఆరాధించుటలో మనము చేయు ప్రతి విషయమునకు దేవుని స్వరము యొక్క అధికారమును కలిగియుండవలెను. మనము ఈ అధికారమును కలిగియుండక పోయినట్టయితే, కాని దేవుడు యేమైతే చెప్పెనో దానికి మించి వెళ్ళితే, మనము మితిమీరిన ఆత్మవిశ్వాసము కలిగిన వారమగుదుము. దేవుడు తన చిత్తమును ఎరిగి ఆచరించవలెనని

వెల్లడి చేసెను, మరియు సమస్త ప్రజలు ఆ చిత్తమును నేర్చుకొని మరియు విధేయత చూపవలసిన బాధ్యతను కలిగియున్నారు. "ప్రభువు యొక్క వాక్యము"[4]గైకొనువలెనను దానిపై లేఖనములు గట్టిగా చెప్పుచున్నవి. గనుక మనము ఈ నియమములను విశ్వసించవలెను. బైబిలునందు ఎంతో తరచుగా పేర్కొన్నమాట ఏమైయున్నదనగా ప్రజలు ప్రభువు యొక్క మాటను వినవలెనని మరియు విధేయత చూపవలెనని ఆశించబడింది (రోమీయులకు 6:17; యాకోబు 1:22).

ఈ విధముగా దేవుడు తన ప్రజలతో ఎల్లప్పుడు వ్యవహరించెను. దేవునిని ఘనపరచుటలో ప్రజలు విఫలము చెందుటచే యెషయా తన దినములయందలి ప్రజలను గద్దించినప్పుడు, దేవునినుండి వారు యేమైతే వినియుండిరో దానిని అనుసరించవలసియుండెనని ఆయన వారికి జ్ఞాపకము చేసెను. "నీకు తెలియ లేదా?" అని ఆయన అడిగెను. "నీవు వినలేదా?" (యెషయా 40:28). యెషయా 1 అధ్యాయమునందు ప్రభువును మరచిపోయిరని మరియు మరల ఆయన యొక్క వాక్యమును విని, తమ పాపములను సరిచేసుకోవలసియున్నదని ఆయన ప్రజలను హెచ్చరించెను (యెషయా 1:4, 10 చూడు).

ప్రవక్తయైన హోషేయ అటువంటి హెచ్చరికనే యిచ్చెను. ప్రజలు పాపము చేసిరి మరియు ఒక దేశముగా ఉండకుండ నాశనము చేయబడు అంచున ఉన్నారను దేవుని నిందను ఆయన తెలియజేసెను. ఎందుకు వారు అటువంటి ప్రమాదకరమైన స్థితిలోనికి పడిపోయి ఉన్నారో అప్పుడు ఆయన వివరించెను:

> నా జనులు జ్ఞానములేనివారై నశించుచున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మశాస్త్రము మరచితివి గనుక నేనును నీ కుమారులను మరతును (హోషేయ 4:6).

ఇశ్రాయేలీయులు దేవుని స్వరమును వినలేదు గనుక వారు నాశనము చేయబడిరి. ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్రము వ్రాయబడిన దానిని అతిక్రమించి ప్రజలు వెళ్ళకూడదని హెచ్చరించుటలో స్థిరముగానున్నదని ప్రవక్తలు అర్థము చేసుకొనిరి.

ఇంకను ముందుకు చూచిన, మనము శ్రేష్ఠమైనదని దేనినైతే భావింతుమో దానిని చేయుటకు మనకు అనుమతి కలదని ఒక విషయముపై దేవుని మౌనమునకు అర్థము కాదని క్రొత్త నిబంధన వివరించుచున్నది. మనము ఈ బోధను హెబ్రీయులకు 7వ అధ్యాయము నందు కనుగొందుము. గ్రంథకర్త తెలియజేసిన దానిని, ఆయన తరువాత "హెచ్చరిక మాట" అని పిలిచెను (హెబ్రీయులకు 13:22), ఆ హెచ్చరిక యందు క్రీస్తును వెంబడించుటకు వారు తీసుకొనిన నిర్ణయమునకు నమ్మకముగా కొనసాగుచుండవలెనని ఆయన తన పత్రిక చదువరులను బ్రతిమాలుకొనెను. ఆ హెచ్చరికతో పాటు, మధ్యవర్తిగా యేసు యొక్క ఉన్నతత్వమును ఆయన చూపించెను. ఈ ఉన్నతత్వమును గూర్చిన ఒక కారణము యేసు యొక్క యాజకత్వమైయున్నది. మానవుల పక్షముగా ఆయన చేయు పనిచే ఆయన యాజకుడై యున్నాడని ఋజువైయున్నది. అయితే, ఆయన యాజకత్వము మోషే ధర్మశాస్త్రము క్రింద అహరోను కుటుంబమునుండి వంశపారంపర్యముగా వచ్చినది కాదు, కాని మెల్కీసెదెకులాంటి యాజకత్వమునుండి వచ్చినది. ఆయనను గూర్చి ఆదికాండము 14వ అధ్యాయము నందు క్లుప్తముగా చెప్పబడెను. హెబ్రీ గ్రంథకర్త నొక్కి చెప్పినట్టుగా,

మెల్కీసెదెకు అబ్రాహామును ఆశీర్వదించెను. ఈ చర్య అతడు అబ్రాహాముకంటె ఎక్కువ అధికారముగల వాడని సూచించెను. లేవి, ఇశ్రాయేలీయుల యొక్క యాజకత్వపు తండ్రి గోత్రము, అబ్రాహాము యొక్క సంతానమై యుంటుండగా, ఆయన కూడ మెల్కీసెదెకు కంటే తక్కువ వాడైయున్నాడు. మెల్కీసెదెకు క్రమము చొప్పున యేసు యాజకుడైయున్నాడని చెప్పుచుండుట చేత లేవీ యాజకత్వము కంటే గొప్పవాడై యున్నాడని చెప్పుటైయున్నది (హెబ్రీయులకు 7:1-10).

అయితే, మోషే ధర్మశాస్త్రము క్రింద యేసు యాజకుడవలేదని గ్రంథకర్త పేర్కొనెను. ఎందుకు? ఎందుచేతననగా, ఆయన వేరొక గోత్రము నుండి వచ్చెను. "మన ప్రభువు యూదా సంతానమందు జన్మించెననుట స్పష్టమే; *ఆ గోత్ర విషయములో యాజకులను గూర్చి మోషే యేమియు చెప్పలేదు*" (హెబ్రీయులకు 7:14; నొక్కి చెప్పింది నాది) మోషే యాజకత్వమునకు యూదా గోత్రము నుండి ఒకనిని కలుపుటను ధర్మశాస్త్రము స్పష్టముగా *ఖండించు*చున్నది అని గ్రంథకర్త వాదన కాదు, గాని దానిని గూర్చి ఏమియు చెప్పబడలేదు అనునదైయున్నది. యాజకులు రావలసిన గోత్రముగా లేవీ గోత్రము ఒకసారి ఎంపిక చేయబడినప్పుడు, యూదా గోత్రము నుండి లేదా మరి ఏ ఇతర గోత్రము నుండియైనను యాజకులను నియమించుటను నిషేధించవలసిన *అవసరత లేదు*. దేవుడు మాట్లాడెను. ఆయన వాక్యమును మించి వెళ్ళుట ఊహించి ప్రవర్తించుటైయున్నది, మరియు అందుచేత పాపము చేయుటైయున్నది. యూదా గోత్రము నుండి ఎవ్వరు యాజకులు కానేరరు – అది నిషేధించబడినందున కాదు, గాని అది అధికార పూర్వకముగా ఆమోదించబడలేదు గనుక.

దేవుని ప్రజలు లేఖనముల మౌనమును వారు ఏమైతే చేయవలెననుకొనుచున్నారో దానిని చేయుట కొరకై అది విడిచిపెట్టబడినట్టుగా వ్యాఖ్యానించరు, కాని చట్టమును మార్చుట కొరకై అధికారము లేనిదిగా దాని మౌనమును చూచిరి. ఈ నియమము జంతు బలులకు, ప్రత్యేకమైన పండుగలకు మరియు దశమ భాగమునకు, అదే విధముగా మోషే నిబంధన యందలి యాజకత్వమునకు వర్తించెను. దేవుని చిత్తము, ఆయన అధికారమునకు సంబంధించి, ఎల్లప్పుడు ఆయన మాటకు ఆయన పిల్లలు విధేయత చూపవలెనని మరియు దానికి మించి వెళ్ళకూడదనియున్నది.

## ముగింపు

ఆయన వాక్యమునకు ఆయన పిల్లలు విధేయత చూపవలెనని దేవుడు ఎదురుచూచుచున్నాడు. మనము దాని పరిమితిలో నివసించవలెనని ఆయన కోరుచున్నాడు, వ్రాయబడిన దానికి యేమియు కలుపరాదు. మరియు తీసివేయరాదు. ఆయన ఏమైతే వెల్లడి పరచెనో దానికి మించి ఊహించి ఒకడు వెళ్ళునప్పుడు ఆయన సంతోషపడడు.

అప్పుడు, విశ్వాసముచే జీవించుట అధికార పూర్వకమైన దేవుని స్వరము పట్ల దృష్టిని కేంద్రీకరించుటైయున్నది. కాలముల యందు దేవుడు ప్రత్యేకమైన క్రియలను నిషేధించెను. కాని లేఖనముల యందంతట సాధారణమైన ఆయన విధానము ఎట్లు జీవించుటను తెలియజేయుటైయున్నది. ఆయన జ్ఞానముతో, ఏది శ్రేష్ఠమైనదో ఆయన యెరుగును. ఆయన యొక్క ప్రేమలో, దానిని ఆయన అనుగ్రహించును. ఆయన ఒక దానిని ఒక విధముగా చేయుమని మనకు చెప్పినప్పుడు, మనము తప్పక ఖచ్చితముగా – మనము కారణములను

అర్థము చేసికొనినను చేసుకొనకపోయినను – ఆయన విధానమును మన మంచి కొరకు చేయవలెను. ఆయన వాక్యమునకు విధేయత చూపుటకు విఫలము చెందువారిని కలుపుట చేతగాని లేదా తీసివేయుట చేతగాని, ఆయన సంతోషించడు. మనము విశ్వాసముచే జీవించవలెనను కొనినట్లయితే దేవుని స్వరమును మనము వినవలెను, ఏమి చెప్పుచున్నాడో దానికి విధేయత చూపవలెను, మరియు దానికి మించి ఎన్నడు వెళ్ళకూడదు.

---

సూచనలు

[1]Jack W. Cottrell, "Restoration and the Word of God," *Christian Standard* 105 (15 November 1970): 1044; quoted in Jack P. Lewis, "New Testament Authority for Music in Worship," in *The Instrumental Music Issue,* ed. Bill Flatt (Nashville: Gospel Advocate Co., 1987), 53. [2]Olan L. Hicks, "Introduction," in Homer Hailey, *Attitudes and Consequences in the Restoration Movement,* 2d ed. (Rosemead, Calif.: Old Paths Book Club, 1952), 7. [3]F. LaGard Smith, *The Cultural Church* (Nashville: 20th Century Christian, 1992), 193. [4]దీనిని చెప్పుటకు గూర్చిన మరింత అదనపు ఋజువుల కొరకై, ప్రవక్త చెప్పిన సందేశమునకు ముందు ప్రామాణికమైయున్న పదములను గమనింపుము, "యెహోవా వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను ..." (1 రాజులు 21:17; యెషయా 38:4; యిర్మీయా 1:4, 11, 13; యెహెజ్కేలు 6:1; 7:1; యోనా 1:1; హగ్గయి 2:10; జెకర్యా 1:1); నెహెమ్యా 8; 9 అధ్యాయాలయందు ఎజ్రా మరియు నెహెమ్యాలచే చెర ముగిసిన తరువాత జరిగిన పునరుద్ధరణనుండి విలువైన పాఠములను నేర్చుకొనవచ్చును.